సాక్షి
విశాఖ సిటీ | బుధవారం |
జనవరి | 18 | 2017

# అభిరుచికి అనుగుణంగా సాగాలి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న హితేష్ ఒబెరాయ్

ఏయూక్యాంపస్ : యువతరం తమ అభిరుచికి అనుగుణంగా సాగాలని ఇన్ఫోఎడ్జ్(ఇండియా) లిమిటెడ్ సంస్థ సిఈవో హితేష్ ఒబెరాయ్ అన్నారు. మంగళవారం ఉదయం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం మూడో వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కేవలం ప్రతిభ మాత్రమే ఉన్నత శిక్షరాలకు చేర్చలేదని, కష్టించే తత్వాన్ని కలిగి ఉంటేనే ఇది సాధ్యపడుతుందన్నారు. దేశంలోని విభిన్న సంస్థలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను తీర్చిదిద్దే వ్యవస్థ దేశంలో అభివృద్ధి చేశామన్నారు. ఇది న్యాయ, పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి అనువైన సమయమన్నారు. కార్యక్రమంలో ఐఐఎం విశాఖ మెంటార్ డైరెక్టర్ ఆచార్య ఆర్.శ్రీనివాసన్, నోడల్ అధికారి ఆచార్య ఎల్.ఎస్ మూర్తి తదితరులు ప్రసంగించారు. గతేడాది సాధించిన ప్రగతిని వివరించారు. సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొన్న, గెలుపొందిన విద్యార్థులు, అధ్యాపకులకు బహుమతులను ప్రధానం చేశారు. సంస్థ ప్రాంగణంలో పలు మొక్కలను నాటారు.